# స్వప్నంలో [illegible]



[illegible] సత్యానంద్

చల్లని సరదాల పందిరక్రిందనుంచి
ంచి కవలి వేడిగాడ్పుల ఎడారిలో హఠాత్తుగా
గో బ్రతుకు నుంచున్నట్లుంది అతనికి. విశా
గున్నా మయిన కాలేజీ ఆవరణలో, పొడ
వయిన వరండాలు, అక్కడ కదిలే

రంగు రంగుల పువ్వుల ప్రవాహం లాంటి ఆడపిల్లలు, అల్లరిగా - అలజడిగా తిరిగే మొగపిల్లలు. సమస్యలు సందేహాలు లేని బ్రతుకుల మొగలి పూల తాలూకు పరిమళం, అన్నీ - క్రొత్తసినిమాహాల్లోని పాత సినిమా యొక్క "ఫ్లాష్‌బాక్"లాగ అనిపిస్తున్నాయి. అగుపిస్తున్నాయి సుందరానికి.

మూడేళ్ళ జీవితాన్ని కాగితంగా మార్చుకుని, ముద్దుగా "డిగ్రీ" అని పిలుచుకుంటూ ప్రస్తుతానికి జేబులో పెట్టుకున్నాడు.

సుందరం మంచివాడు,[ఇది అతని అభిప్రాయమే!]

పాపం - వాడుత్త వెర్రివెధవ [ఇది వాళ్లమ్మగారి అభిప్రాయం.]

"వాడా - వాడు పరమరౌడీ.... "ఎ"క్లాస్ రోగ్—ఆపైన లుచ్ఛా - దగుల్బాజీ -" ఇవన్నీకూడా ఎదిగిన ఆడపిల్లలువున్న ఇంటాయన అభిప్రాయం. ఆయన అభిప్రాయాన్ని పట్టించుకోవద్దంటాడు సుందరం.

సుందరం చాలా చిలిపిమనిషి - హీరోలా వుంటాడు - ఇది కాలేజీలో కొందరమ్మాయిల అభిప్రాయమని సుందరం అభిప్రాయం - అభిప్రాయమేకాకనిజమని అనుమానం కుడానూ. [పాపం!]

ఏమయితేనేం, ప్రస్తుతం సుందరం పెద్దనిరుద్యోగి. (ఇది నికార్సయిన నిజం).

అతనికి ఆ డిగ్రీయేకాక, కొంచెం తెలివితేటలు, మరికొంచెం ఆలోచనలు, చాలా ఆశలు, చాలాచాలా ఆశయాలు, ఒకతల్లీ. ఒక చెల్లెలు, కాస్త ధైర్యం, రెండేళ్ళక్రితం రిసీవ్ చేసుకున్న రెండు ప్రేమలేఖలు, సగంలో ఆగిన నాలుగుకథలు, తిరిగి వచ్చిన రెండుకథలు, చక్కటి కళ్ళు, సన్నటి ముక్కు, ఎక్కువ అందమైనతక్కువ ఆరోగ్యకరమైన ఒళ్లు-ఇవన్నీ కూడా కలిగివున్నాడు. ప్రస్తుతం డిగ్రీ, తల్లీ, చెల్లీ మినహాయిస్తే మిగిలిన వాటి మీద కంటె అతనికి ఉద్యోగంమీద ఇష్టం ఎక్కువగా వుంది.

అందుకే అతను ప్రస్తుతం దాని కోసం అన్వేషిస్తున్నాడు.

అన్వేషించినా దొరకనివి ప్రేమ - పెళ్ళాంలో ప్రేమఅని. చదువు-వుద్యోగంలో ఉద్యోగమని చావు-బ్రతుకుల్లో బ్రతుకు అని సుందరం అభిప్రాయం. ఆ అభిప్రాయం, ఈమధ్య మరి కొంచం ఎదిగి పోసాగింది.

ఛైర్మన్‌గారుఇచ్చిన రికమండేషన్ లెటర్‌కంటె- మాజీమంత్రిగారు [మళ్లీ ఆ "గిరి"లో సుఖపడే అవకాశాలు ఆయనకి చాలా వున్నాయట.) ఇచ్చిన రికమండేషన్ లెటర్‌కి విలువఎక్కువ అవటం వలన అంతకుముందు

బోయిన ప్రాక్షపణ

శాయి.

కా

గా

ల్లాంటి ఆ పెదాలు అందంగా కదులుతున్నాయి భయం....భయంగా.

ఇంజన్ బానెట్ మీద మోచేయి ఆన్చి పైపు అంటించుకుంటున్న గజపతి గారు క్షణంసేపు సుందరం కేసి చూచి, ఆపైన అతను చూస్తున్నవైపు చూసి, మళ్ళీ తలదించి పైపు కేసి చూస్తూ—

"మా అమ్మాయి పద్మిని ... ప్రస్తుతం నీకేసి క్షమార్పణగా చూస్తోంది. కారణం కారుతో డేష్ ఇచ్చినందుకు- అందుకు కారణం కొత్తగా డ్రైవింగ్ నేర్చుకోవటమే....కదూ పాపా...." అన్నారు. అప్పుడు తల ఎత్తారు.

అప్పుడే తల కొంచెం దించింది పద్మిని. అప్పుడే తల గజపతిగారి కేసి తిప్పాడు సుందరం.

గజపతి గారు పదిలంగా పైపువైపు చూస్తూ మృదువుగా పొగ వదిలారు.

సుందరం మళ్ళీ ఒకసారి కార్లోకి చూసాడు.

అందమైన ఆ కళ్ళు ఏదో అన్నట్టున్నాయి.

సుందరం కళ్ళకేసి బింకంగా జవాబిస్తున్నాయి. కామోసు....

గజపతి గారు పైపుని పెదాల నుంచి ప్రక్కకి తప్పించి అన్నారు—

"మాపాప 'సారీలు' 'ఎక్స్యూజ్ మి'లు

ఇక్కడ చెప్పదు ఇంటిదగ్గరే...."

సుందరానికి మళ్ళీ కోపం రాబోతోంది.

అది గ్రహించి గజపతిగారు చటుక్కున అన్నారు.... "సారీ తో పాటు కాఫీకూడ అందువుగాని.... కమాన్-"

సుందరం మళ్ళీ ఆ కళ్ళకేసి చూసాడు.

"అవును....రండి...." అంటున్నట్టున్నాయి ఆ కళ్ళు-అందుకే కదిలాడు.

"పాపా. స్టీరింగ్ నాకియ్యి....ఈ రోజు అట్టె బాగుండలేదు...."నవ్వారు గజపతిగారు.

రాజహంసలా కారుదిగి వెనక సీట్లోకి కూర్చుంది పద్మిని. సుందరం గజపతిగారి ప్రక్కన కూర్చున్నాడు.

కారు కదిలింది....

"నీ పేరేమిటోయ్ ..." గజపతి గారు అన్నారు.

"సుందరం అనుకుంటా...." తిక్కగానే వచ్చింది జవాబు.

"ఏం చూస్తూంటావు...." పైపు పళ్ళమధ్య పెట్టి అన్నారు.

"ఖాళీగా వుంటాను, కలలు కంటూ వుంటాను. కార్లక్రింద మాత్రంపడుతూ వుండను...."

ఫక్కుమన్నాయి వెనక సీట్లో పెదాలు.

గంభీరంగా నవ్వి గజపతిగారు మెచ్చుకోలుగా చూసారు అతనివైపు-

"రోడ్డువైపు చూడండి- మీ చేతి యాక్సిడెంటుకి కారు చిన్నబుచ్చుకుంటుంది...."

నిజంగానే నవ్వేశారు గజపతి గారు. "ఏం చదివావు...." నవ్వు ఆపి అడిగారు.

"నవల్సు, కథలు, బి. యస్.సి.-" సుందరం విసురుగా అన్నాడు.

పైపు ఆపి పకపక నవ్వారు గజపతి గారు-"గట్టివాడివె ఫర్వాలేదు...."

మీ కారంత కాదు- ఫర్వావుంది-"

వెనకసీట్లోను, ముందు సీట్లోను నవ్వులు పువ్వులై విరిశాయి.

కారు పెద్దగేటులోంచి ముందుకు కదిలి పెద్ద పోర్టికోలో ఆగింది.

గజపతిగారు- ఆయనగారి అమ్మాయిగారు-సుందరం క్రిందకి దిగారు.

"కమాన్ .." అతని భుజంమీద తట్టారు.

"ప్రొద్దున అంటిన దుమ్ము దులుపుతున్నావా ." మామూలుగా అన్నాడు సుందరం.

పకపక నవ్వేశారు గజపతిగారు. మనోహరంగా నవ్వేశారు వారి అమ్మాయిగారు.

కాసేపటికి—

విశాలమయిన హాలులో నాలుగు సోఫాలలో మూడింటిమీద ఆ ముగ్గురు కూర్చుని వున్నారు. కాఫీలు తాగుతున్నారు ...కాఫీపూర్తి చేసి తనకర్తవ్యం అయిపోయినట్లు పేపరు చూసుకుంటున్నారు గజపతిగారు.

అప్పుడే తల ఎత్తింది పద్మిని- "వెరీసారీ.... క్రొత్తగా నేర్చుకుంటున్నాను డ్రైవింగ్...."

"నెవర్‌మైండ్...." సుందరం మెల్లిగా అన్నాడు.

అంతవరకు పేపరు చాటునవుంచిన మొహాన్ని ప్రక్కకితప్పించి, చిన్నగా నవ్వి "ఎలాగయినా ఏవోయ్ సుని ఆ వయసు గౌరవిస్తుందోయ్ ...." అన్నారు గజపతిగారు.

అర్థంకానట్లు డాడీ వైపుచూసింది పద్మిని.

"అవునమ్మా-నన్ను నానా మాటలు అన్నాడా-నిన్ను నెవర్‌మైండ్ అంటున్నాడు .... ఏమంటానయ్యా సుందరం...."

సుందరం నవ్వేశాడు, క్రింద పెదాన్ని మునిపళ్ళతో అదిమి, తల కొంచెం దించి- కళ్లు కదుపుతూ,

చెక్కిళ్ళు ఎరుపుగా మారగా

---

రాజా : ''రాణీ! నిన్ను నా ప్రాణాధికంగా ప్రేమిస్తున్నాను నువ్వు కూడా నన్ను ప్రేమించవూ ?''

రాణి : ''మరి నన్ను పెళ్ళిచేసుకుంటావా ?''

రాజా : ''నేనడిగిన దానికి సమాధానం చెప్పకుండా అలా మాట మారిస్తే నేనేం చేసేది రాణీ!

అందంగా నవ్వుతోన్నట్లుగా నవ్వింది పద్మిని.

"మహాచెడ్డ స్మైల్ ...."మనసులో అనుకున్నాడు సుందరం.

పేపరు ప్రక్కనపడేసి, పైపుని క్షణకాలం పరామర్శించి సుందరంతో అన్నారు గజపతిగారు....

"ఏదైనా జాబ్ చేస్తున్నావా...."

ఈ క్రొత్త ప్రశ్న-తన పాత పరిస్థితిని జ్ఞప్తికి తేవటంతో మెల్లగా అన్నాడు-"అనెంప్లాయింట్‌మెంట్‌లో ఆరునెలలబట్టి పనిచేస్తున్నాను....''

గజపతిగారు నవ్వారు...."ఎక్కడయినా 'ట్రై' చేసావా....''

"ఇక్కడ, అక్కడ అనకుండా ఎక్కడబడితే అక్కడ ట్రై చేసాను"

గజపతిగారు నిశ్శబ్దంగా పొగ వదులుతున్నారు.

అంతవరకు పెదాలతో మెడలోని హారం తాలూకు లాకెట్‌ని చప్పరిస్తూ, ఆసక్తితోనూ, కళ్ళతోనూ సుందరాన్ని చూస్తున్న పద్మిని అంది-"డాడీ.... మన హారతికి...."

"యస్-యస్-మన హారతికి ఎలాగయినా మనిషి కావాలిగదా- ఏమోయ్ నీకు సాహిత్యంలో పరిచయం వుందా-"

"కాస్త ప్రవేశం కూడానూ-"

''ఇంకేం-హారతికి తగినవాడివే-'' అని, సుందరం కళ్ళలోని అయోమయాన్ని చూసి నవ్వేసి అన్నారు- "కంగారుపడకోయ్-హారతి మా రెండో అమ్మాయికాదు-పత్రిక-నాకు తోచక సరదాగా నడిపిస్తున్న వారపత్రిక-ప్రస్తుతం భర్త వదిలిన భార్యలావుంది-నువ్వు 'ఎడిటర్' పేరుమీద దానికి భర్తగా చలామణీ కావాలి-కట్నం నెలకి మూడువందలు-'

గజపతిగారి మాటలకి పద్మిని పకపక నవ్వుతోంది.

సుందరానికి ఆయన మాటలు నచ్చాయి.

అంతకంటె అసలు విషయం నచ్చింది.

నిజానికి ఈ రెండింటి కంటె ఆ క్షణంలో కడలి అంచులలో కరిగే సంజె పెదవుల ఎరుపులో వెలిగి విరిగిన సౌందర్యంలా అనిపించిన ఆ అమ్మాయి-పద్మిని నవ్వు నచ్చింది-

"ఏమంటావోయ్-'' గజపతిగారు అన్నారు. "కాదనను అని మీకు తెలుసు-"

సుందరం మాటలకు ముగ్గురూ నవ్వేశారు.

సుందరానికి ఉద్యోగం రావటం అతని బ్రతుక్కి. మన కథకికూడా మరో మంచి మలుపు అయింది-

కాలేజీలో చదివేరోజుల్లో అతనిలో ఉండే ఉద్రేకం. ఉత్సాహం, తెగింపు, పట్టుదల. ధైర్యం, ఇవన్నీకూడా ఆ మధ్య ఉద్యోగంలేని బెంగతో

చిక్కిపోయినా, మళ్ళీ ఉద్యోగం రావటంతో హుషారుగా బలిశాయి. ఉద్యోగం కూడా 'ఇండిపెండెంట్' కావటం వలన అవన్నీ మరీ చెలరేగాయి. ఇదివరకు ఒక కాపీ కొనేవారు, ఇప్పుడు మూడేసి కాపీలు కొంటున్నారేమో తెలీదుగాని, పత్రిక సేల్సు మరో రెండురెట్లు పెరిగాయి.

సుందరం సంపాదకీయం అన్ని విషయాలనీ నిష్పక్షపాతంగా చెప్తోంది. ముఖ్యంగా నిరుద్యోగం, ప్రభుత్వ కర్తవ్యం విషయాల్లో మరీనూ.

ఇదివరలో పడని సుందరం కథలు ఇప్పుడు పడసాగాయి జనంమీద.

ఆ పైన ఇంకా, ఇంకా, అతని తాలూకు కొత్త కథలు జనంమీద పాఠక ప్రపంచంమీద విరుచుకు పడటం 'హాబీ'గా పెట్టుకున్నాయి.

గజపతిగారికి అతనంటే గల గౌరవం, అభిమానంగా ఆకారం పుచ్చుకుంది. దానికి వయస్సు పెరిగింది. పద్మినితో అతనికిగల పరిచయం, చనువుగానూ సన్నిహితత్వంగానూ మారింది. దాని అంచులు అటూ-ఇటూ వెళ్ళి సర్దుకున్నాయి.

ప్రెస్‌లో పని పూర్తవగానే గజపతిగారి ఇంటికి రావటం-పద్మినితో కాలక్షేపం అలవాటయ్యింది. ఆకాశంలో ఒంటరిఒంటరి తారల్లాంటి ఆమె మెరిసే కనులలోనూ, అప్పుడే విచ్చుకున్న దిగజారే అందమయిన సంధ్యయొక్క పిరిసిన కాంతుల్లాంటి ఆమె చెంపల కెంపుల్లోను, మధ్యకి చీలి కదిలే ఇంద్రధనస్సు ముక్కల్లా అనిపించి, ముదుగా, ముగ్ధమనోహరంగా అగు పించే ఆమె పెదాల్లోను పసిపాప మాట లాంటి ఆమెమాటల్లోనూ, పల్చటి పువ్వుల్లాంటి ఆమె నవ్వులలోనూ, సుందరానికి, ఎంతో ఆకర్షణా-ఆత్మీయతా అగుపించసాగాయి.

అతనికి పద్మిని మీదగల భావాలకి ఆశ లాంటిది కలిగింది.

ఆ వెంటనే ఓ నాలుగు ప్రేమ కథలురాసి పబ్లిష్ చేసాడు సుందరం.

ఇలాగ సుందరం బ్రతుకు అందమయిన కాలం తాళ్ళమీద అమెరికన్ కారులా జారిపోతోంది.

• • •

"నీ కథ చదివాను ..." —పద్మిని సోఫాలో వెనక్కి వాలింది.

ఎదురుగా మరో సోఫాలో కూర్చున్న సుందరం, సిగరెట్ పొగపీల్చి-తనకి అక్కర్లేదని మళ్ళీ వదిలేసి "ఊ" అన్నాడు.

"ప్రేమ గురించి నీ అభిప్రాయం అట్టే నచ్చలేదు....నాకు."

"ఎందుకు...." —ఎందుకో సుందరం గుండె గుబగుబలాడింది.

"నీ కథలన్నింటిలోనూ ప్రేమించుకోగానే పెళ్ళి. ఇక సుఖాంతం. కాని ప్రేమ అంటే త్యాగానూ-హాయిగానూ

ఫలించదని నా అభిప్రాయం —" పద్మిని అంది.

"లైలా - మజ్నూ. దేవదాసు- పార్వతి. వీళ్ళందరూ కలసి నేటి యువతరం ప్రేమ విషాదం లోనే అంతమవుతుందనే అభిప్రాయం స్థిర పరిచారు — కాని అది పొరపాటు."" సుందరం నిజంగానే రచయిత లాగ మాట్లాడు తున్నాననుకున్నాడు — "ప్రేమలు విజయవంతమయి పెళ్ళిగా ఆకారం మార్చుకున్నవి కూడా చాలా వున్నాయి...."

"ఉండవచ్చు.... కానీ — ప్రేమకు విషాదం ఒక శాపం అని నా ఉద్దేశ్యం—' పద్మిని మెల్లగ అంది.

"నా న్నేను ! అసమర్థులు, దౌర్భాగ్యులు, బలహీనులు, పిరికివాళ్ళు, ప్రేమించుకుంటే. ప్రేమకు విషాదం శాపం కాక మరేమవుతుంది—"— సుందరం అన్నాడు.

"అయితే నీ కథలలో లాగ ఒకరిని ఒకరు చూసుకోవటం, మాట్లాడుకోవటం, ప్రేమించుకోవటం, సలక్షణంగా పెళ్లి చేసుకోవటం నిజజీవితంలో జరుగుతుందంటావా —"

"జరుగుతుందని అనను — జరగాలని అంటాను. అప్పుడే ప్రేమ విలువయిన ఆదర్శంగా మారుతుంది. అంతే కాదు ప్రేమ అనేది ఒక మహా అద్భుతమయిన శక్తి. దానికి ఓటమి కలగటం చాలా అవమానకరమయిన విషయం. దానికి గెలుపు సమకూర్చలేని మనుషులు దానికి దూరంగా వుండటమే 'నయం' పద్మిని క్షణం అతని వైపు చూసి— "ఒక వేళ ఆ ప్రేమకి పెద్దలు అడ్డువస్తే—"— అంది.

"అంటే —"

"అది — కులమత భేధాలుగాని - అంతస్థుల తారతమ్యాలుగాని-'' ఈ రెండో మాట చాలా స్పష్టంగా ఛటుక్కున ఆమె కళ్ళలోకి చూశాడు. సుందరం-వెలుగుతున్న ఆమె కళ్ళు సిగ్గుమబ్బులు అడ్డురాగా కొంచెంగా మూసుకున్నాయి.

సుందరం మనసులో మధురంగా నవ్వుకున్నాడు-

"అక్కడే ప్రేమికులకి ధైర్యం ఉపయోగంలోకి రావాలి-వాళ్ళది నిజమైన ప్రేమ అయితే అన్ని బంధాలని త్రెంచుకోవాలి. అన్ని అడ్డంకులను దాటిపోవాలి- ఎవరినీ లక్ష్యపెట్ట కూడదు-''

పద్మిని తలఎత్తింది. సూటిగా అతనివైపు చూస్తోంది. ఆ చూపులో ఏదో ప్రశ్న -

సుందరంలోని ఉద్రేకానికి ఉత్సాహం ఎక్కువయ్యింది.

"ధనికుడి కొడుకు పేదవాడి కూతుర్ని ప్రేమించినా ఈ పెద్దల అడ్డంకులు ఎదురవటం మనంవింటాం అలాంటప్పుడే ఆ ప్రేమకి పరీక్ష జరు



ఆనందంతో వేడుకలు జరుపుకోవటం కోకా-కోలాతో ఎంతో స్నేహపూరితం. దాని సొగసైన యింపైన రుచిని తనివితీరా ఆనందించండి. ఎన్నటికీ ముఖము మొత్తనిది దీనిరుచి. కోకా-కోలాతో అడుగడుగునా కమ్మని కలలాగా జీవించండి.

అడుగడుగున కోకా-కోలా,
ఆనందానికి కోకా-కోలా

కోకా-కోలా, కోకా-కోలా కంపెనీవారి రిజిష్టరు చేయబడిన ట్రేడుమార్కు.

**కోకా-కోలా సాంగత్యం బ్రతుకే ఒక సారస్యం!**

Coca-Cola

CMCC-9 -162 TEL

గుతుంది. ధైర్యంచేసి ఆ ప్రేమ పరీక్షకి నిలవాలి—అప్పుడే విజయం."

పద్మిని అతనివైపే చూస్తోంది.

"అవును అలాంటప్పుడు లోకానికి వెరవక లేచిపోవాలి——"

"లేచిపోవటమా–" పద్మిని కాస్త భయంగా అంది.

"అవును. ఆ మాట వింటేనే అసహ్యంగా వున్నట్లుంది–కనక వెళ్ళిపోవటం అనుకుందాం."

"కానీ–'' పద్మిని ఏదో అనబోతోంది.

'కానీ లేదు–ఏం లేదు– అలాచేస్తే నే వ్యక్తిత్వానికి విజయం. నేనే రోమియో నయివుంటె, బాల్కనీ మీనుంచి జూలియట్‌ని క్రిందకి దింపేసి అప్పుడే పారిపోదును–ఖయిస్ నయివుంటే లైలాతో మొదట్లోనే మరో మంచి కంట్రీకి లేచిపోదును – సారీ – వెళ్ళిపోదును–' సుందరం అన్నాడు.

పద్మిని ఎటో చూస్తూ—'నిజంగా–?' అంది.

'అవును.'

పద్మిని సోఫాలోంచి లేచింది. మెల్లగా అందమయిన పూలరంధంలా కిటికీ దగ్గరకు నడిచింది. చల్లని ఆ సాయంసంధ్య మెల్లగా రాత్రిలా రహస్యంగా రంగులు మార్చుకుంటోంది. ఎక్కడిదో పిల్లగాలి అల్లరిగా ఆమెను తాకి ఒళ్ళు పులకరింపచేస్తోంది. ఎక్కడో యౌవ్వనం ఒళ్లువిరుచుకుని ఒంపులు తిరుగుతూ కరిగి, కరిగి సాయంసంధ్య రేఖలలో లీనమయి విరిగి విస్తరించుకుంటోంది. కిటికీ లోంచి పడే వల్చటికాంతి, గదిని గమ్మత్తుగా వెలిగిస్తోంది. కిటికీ ప్రక్కనున్న మాధవీలత పరిమళం మత్తుగా వీస్తోంది. సుందరం ఆమెను చూస్తూ మెల్లగాలేచాడు. ఎప్పుడో కథల్లో చదివిన రాకుమారిలాగ, ఎప్పుడూ కలలో చూడని దేవతలాగ, మెత్తటి ఆ చీరకి మెరుపును తెస్తూ నుంచున్న ఆమె దగ్గరకి మెల్లగా నడిచాడు. ఆమె ప్రక్కగా నుంచున్నాడు. ఊహించని వింతవాసన అతని ప్రాణాన్ని పదునుగా కోస్తోంది. కొంచెంగా ఒంగుని అడిగాడు–'నువ్వు ప్రేమించావా–'

ఆమె మెల్లగా తలతిప్పి అతనివైపు చూసింది. సుందరం ఆమె వైపే చూస్తున్నాడు.

ఎడారిలోని పిరమిడ్లమధ్య ఏకాంతంలోని చిత్రమయిన నిశ్శబ్దం.

కొండలమధ్య లోయలో మెలి తిరిగిన మంచుతెర సదృశ్యం.

సవ్వడి కాకుండా తెరుచుకున్న సౌందర్యపు ఖనిలోంచి 'అందం' ఒలికినట్లు అనుభవం.

'పద్మా–'సుందరం గొంతు మెల్లగా అంది.

పద్మిని అలాగేచూస్తూ – మెల్లగా అడుగులువేస్తూ ఆగదిలోంచి బయటకి నడిచివెళ్ళిపోయింది.

సుందరస్వప్నం చూచే ప్రేక్షకుడి

లా వుండిపోయిన సుందరం మధురంగా నవ్వుకున్నాడు.

అతని మనసులో అనేక 'చందమామలు' రాలిపోయి, పగిలిపోయాయి. వెన్నెల వెల్లువైపోయింది. సదరు మనసు సరదాల సౌందర్యపు సహారాగా మారిపోయి చల్లటి గాడ్పులని విసురుగా వీస్తోంది, అందాల విశ్వంలోంచి రాని ఆనందపు అర్ణవంలో రాలినట్లయింది-

అతను చకచకా నడుస్తూ-లోపలికి వస్తున్న గజపతిగారిని గుర్తించకుండానే - వెళ్ళిపోయాడు. నిద్రలో నడుస్తున్నట్టుగా వెళ్ళిపోతున్న సుందరాన్ని చూసి ఆశ్చర్యంతో ధ్వజస్థంభంలా నిలుచుండిపోయారు గజపతిగారు. ఆ రాత్రి సుందరం అనుభవానికిమించిపూహించి ప్రేమకథ ఒకటి రాసేశాడు.

ఆ మరునాడు, ఆ పైరోజు కూడా అనుకోని పనులవలన- అనివార్యకార్యక్రమాల వలన "గజపతిగారింటికి వెళ్ళలేదు సుందరం ఆ మూడవరోజు సాయంకాలం తన క్రొత్తకథ పడిన "హారతి" క్రొత్తసంచిక తీసుకుని గజపతి గారింటికి బయల్దేరాడు సుందరం.

మెట్లెక్కి- హాల్లోకి ప్రవేశించాడు సుందరం.

హాలుమధ్యగల సోఫాలో కూర్చుని కళ్ళుమూసుకుని గంభీరంగా పైపులోంచి పొగలు వదులుతున్నారు గజపతిగారు. టీపాయ్‌మీదకి చాపినకాళ్ళని మెల్లిగా కదుపుతున్నారు.

సుందరం మెల్లగానడిచి. ఆయనకి ఎదురుగావున్న సోఫాలోకూర్చున్నాడు.

గజపతిగారు కళ్ళు తెరచి సుందరం వైపు చూసారు. ఆయన చూపు తాపీగా - సూటిగా వుంది. క్షణం ఆగి- కోటుజేబులోకి చెయ్యిపోనిచ్చి నీలం కాగితాన్ని తీసి సుందరంమీదకి విసిరారు. రాలిన. నీలపు పువ్వులాంటి ఆ కాగితాన్ని అందుకుని విప్పాడు సుందరం. అందులో.

"డాడీ—

క్షమించు. ప్రేమకి న్యాయం చేకూర్చటం ప్రతిమనిషి కర్తవ్యం అందుకు ధైర్యం, తెగింపు, మరీ-మరీ కావాలి. సిగ్గుపడటం - భయపడటం నిజంగా పిరికితనం. అందుకే నేను ప్రేమించిన నా స్నేహితుడు రాజశేఖరంతో వెళ్ళిపోతున్నాను. నన్ను క్షమించి, సహిస్తే 'రాజు'తో కలసి నీ దగ్గరకి వచ్చేస్తాను. డాడీ - ఈ ప్రేమ విషయంలో ప్రోత్సాహం, ధైర్యం. సలహాలు ఇచ్చిన సుందరానికి నా థాంక్సు చెప్పండి-

మీ పాప.

□□